# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 26-11-2021 | RNI No.52865/93-Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 86 | పేజీలు:4 | వెల: రూ.1/-


## కేంద్రంపై ఆగ్రహం.. సింగరేణిలో సమ్మె సైరన్..

హైదరాబాద్, నవంబర్ 25: సింగరేణిలో సమ్మె సైరన్ మోగింది. నాలుగు బొగ్గు గనుల ప్రయివేటీకరణను వేలం వేయాలని కేంద్రం నిర్ణయించింది. కేంద్రం నిర్ణయాన్ని టీబీజీకేఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సమ్మె నోటీసు ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని టీబీజీకేఎస్ ప్రకటించింది. కేంద్రం దిగొచ్చే వరకు పోరాటం చేస్తామని సింగరేణి కార్మికులు స్పష్టం చేశారు. కల్యాణ్ ఖని బ్లాక్ –6, కోయగూడెం బ్లాక్ –3, సత్తుపల్లి బ్లాక్ –3, శ్రావణపల్లి బొగ్గు గనులను వేలం వేయాలని కేంద్రం నిర్ణయించింది.

# నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రధాని మోదీ శంఖుస్థాపన



న్యూఢిల్లీ, నవంబర్ 25:ఉత్తర్ ప్రదేశ్ లో నోయెడా అంతర్జాతీయ విమానాశ్రయాని కి శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ'ఈ విమానాశ్రయం ఈ ప్రాంతాన్నం తటినీ 'నేశనల్ గతిశక్తి మాస్టర్ ప్లాన్' యొక్క ఒక శక్తిమంతమైన ప్రతిబింబం గా మార్చుతుంది""ఈ విమానాశ్రయం ఉత్తర్ ప్రదేశ్ లో పశ్చిమ ప్రాంతాని కి చెందిన వేల కొద్దీ ప్రజల కు కొత్త ఉపాధి ని కూడా కల్పిస్తుంది"

"డబల్ ఇంజన్ గవర్నమెంటు యొక్క ప్రయాసల తో, ప్రస్తుతం దేశం లోకెల్లా సంధాన సదుపాయాలు అమితం గా ఉన్నటువంటి ప్రాంతం గా ఉత్తర్ ప్రదేశ్ అవతరిస్తోంది""రాబోయే మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఖుర్జా చేతివృత్తుల వారు, మేరఠ్ లోని క్రీడల పరిశ్రమ, సహారన్ పుర్ యొక్క ఫర్నిచర్, మొరాదాబాద్ లోని ఇత్తడి పరిశ్రమ, ఆగ్ రా లోని పాదరక్ష లు మరియు పేఠా పరిశ్రమ లు పెద్ద ఎత్తు న సమర్ధన ను అందుకొంటాయి""మునుపటి ప్రభుత్వాల ద్వారా మిథ్యా స్వప్నాల ను చూసినటువంటి ఉత్తర్ ప్రదేశ్ దేశీయం గా మాత్రమే కాక అంతర్జాతీయం గా కూడాను తన యొక్క ముద్ర ను వేస్తున్నది"

"మౌలిక సదుపాయాల కల్పన మాకు 'రాజనీతి' (రాజకీయాల) లో ఒక భాగం కాదు గాని అది 'రాష్ట్ర నీతి' (జాతీయ విధానం) లో ఒక భాగం గా ఉంది"ఉత్తర్ ప్రదేశ్ లో నోయెడా అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనుల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం లో పాలుపంచుకొన్నవారి లో ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మంత్రులు శ్రీ జ్యోతిరాదిత్య సింధియా, జనరల్ శ్రీ వి.కె. సింహ్, శ్రీ సంజీవ్ బాలియాన్, శ్రీ ఎస్.పి సింహ్ బఘేల్, శ్రీ బి.ఎల్. వర్మ లు ఉన్నారు.సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, 21వ శతాబ్ది కి చెందిన నూతన భారతదేశం అత్యుత్తమమైనటువంటి ఆధునిక మౌలిక సదుపాయాల లో ఒకటైన మౌలిక సదుపాయాన్ని ప్రస్తుతం నిర్మిస్తున్నది అని పేర్కొన్నారు. "మెరుగైన రహదారులు, మెరుగైన రైల్ నెట్ వర్క్, మెరుగైన విమానాశ్రయాలు మౌలిక సదుపాయాల సంబంధి పథకాలు మాత్రమే కావు గాని అవి యావత్తు ప్రాంతాన్ని పరివర్తన కు లోను చేస్తాయి; ప్రజల జీవితాల ను అవి సంపూర్ణం గా మార్చివేస్తాయి" అని ఆయన అన్నారు.

నోయెడా అంతర్జాతీయ విమానాశ్రయం భారతదేశం లో ఉత్తర ప్రాంతాని కి లాజిస్టిక్స్ గేట్ వే గా అవుతుంది. ఈ విమానాశ్రయం యావత్తు ప్రాంతాన్ని 'నేశనల్ గతిశక్తి మాస్టర్ ప్లాన్' తాలూకు ఒక సశక్త ప్రతిబింబం గా మార్చి వేస్తుంది అని కూడా ఆయన అన్నారు.

"మౌలిక సదుపాయాల సంబంధి అభివృద్ధి యొక్క ఆర్థిక పరిణామాన్ని గురించి ప్రధాన మంత్రి వ్యాఖ్యానిస్తూ, విమానాశ్రయం నిర్మాణ కాలం లో ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతాయన్నారు. విమానాశ్రయం సాఫీ గా నడవాలి అంటే వేల కొద్దీ ప్రజల అవసరం కూడా ఉంటుంది. అందువల్ల, ఈ విమానాశ్రయం యుపి పశ్చిమ ప్రాంతం లో వేలాది ప్రజల కు కొత్త గా ఉపాధి ని సైతం అందిస్తుంది" అని ఆయన అన్నారు.స్వాతంత్ర్యం తాలూకు ఏడు దశాబ్దులు గడచిన తరువాత మొట్టమొదటిసారి గా ఉత్తర్ ప్రదేశ్ సదా తనకు హక్కు ఉన్న దాని ని అందుకోవడం మొదలు పెట్టింది అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. డబల్ ఇంజన్ గవర్నమెంటు యొక్క ప్రయాస ల ద్వారా దేశం లో కెల్లా ప్రస్తుతం అత్యంత సంధాన సదుపాయం కలిగిన ప్రాంతం గా ఉత్తర్ ప్రదేశ్ అవతరిస్తోంది అని ఆయన అన్నారు. భారతదేశం లో వర్ధిల్లుతున్న విమానయాన రంగం లో నోయెడా అంతర్జాతీయ విమానాశ్రయం ఒక ప్రధానమైనటువంటి పాత్ర ను పోషిస్తుంది, మరి ఇది విమానాల నిర్వహణ, మరమ్మతు, ఇంకా కార్యకలాపాల కు ఒక కీలకమైన కేంద్రం అవుతుంది అని ఆయన చెప్పారు. 40 ఎకరాల లో మెయింటనన్స్, రిపేర్ ఎండ్ ఓవర్ హాల్ (ఎమ్ఆర్ఒ) సదుపాయం రానుంది, ఇది వందల కొద్దీ యువ జనుల కు ఉపాధి ని ఇస్తుంది అని ఆయన అన్నారు. ఈ తరహా సేవల ను విదేశాల లో పొందడం కోసం భారతదేశం ప్రస్తుతం వేల కొద్దీ కోట్ల రూపాయల ను ఖర్చు పెడుతోంది అని ఆయన చెప్పారు.రాబోయే ఇంటిగ్రేటెడ్ మల్టి-మాడల్ కార్గో హబ్ ను గురించి ప్రధాన మంత్రి వ్యాఖ్యానిస్తూ, నలు దిశలా భూమి నే సరిహద్దులు గా కలిగిన ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రం లో విమానాశ్రయం ఏర్పాటు అనేది చాలా ప్రయోజనకారి కానుంది అన్నారు. ఈ హబ్ అలీగఢ్, మథుర, మేరఠ్, ఆగ్ రా, బిజ్ నౌర్, మొరాదాబాద్, ఇంకా బరేలీ వంటి పారిశ్రామిక కేంద్రాల కు సేవల ను అందిస్తుంది అని ఆయన చెప్పారు. త్వరలో రూపుదిద్దుకోబోయే మౌలిక సదుపాయాల ద్వారా ఖుర్జా ప్రాంత చేతివృత్తుల కార్మికులు, మేరఠ్ లోని క్రీడల పరిశ్రమ, సహారన్ పుర్ ఫర్నిచర్, మొరాదాబాద్ లోని ఇత్తడి పరిశ్రమ, ఆగ్ రా కు చెందిన పాదరక్ష ల, పేఠా ల పరిశ్రమ లు పెద్ద ఎత్తున సమర్ధన ను అందుకోగలుగుతాయి అని ఆయన అన్నారు.

మునుపటి ప్రభుత్వాలు ఉత్తర్ ప్రదేశ్ ను వంచన లో, అంధకారం లో ఉంచుతూ వచ్చాయి. ఇదివరకటి ప్రభుత్వాల ద్వారా మిథ్య స్వప్నాల ను కాంచిన అటువంటి ఉత్తర్ ప్రదేశ్ దేశీయం గానే కాకుండా అంతర్జాతీయం గా కూడా తనదైన ముద్ర ను వేస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. ఇదివరకటి ప్రభుత్వాలు ఉత్తర్ ప్రదేశ్ లోని పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పట్ల ఏ విధమైన అలక్ష్యాన్ని వహించాయో జేవర్ విమానాశ్రయమే దానికి ఒక ఉదాహరణ గా ఉంది అంటూ ప్రధాన మంత్రి ప్రస్తావించారు. రెండు దశాబ్దాల కు పూర్వం ఉత్తర్ ప్రదేశ్ లో బిజెపి ప్రభుత్వం ఈ పథకాని కి రూపకల్పన చేసింది అని ఆయన అన్నారు. అయితే ఆ తరువాత ఈ విమానాశ్రయం దిల్లీ, ఇంకా లఖ్ నవూ ల లోని ఇదివరకటి ప్రభుత్వాల పెనగులాట లో చాలా సంవత్సరాల పాటు చిక్కుకొని పోయింది అని ఆయన అన్నారు. యుపి లో ఇదివరకటి ప్రభుత్వం అప్పటి కేంద్ర ప్రభుత్వాని కి ఒక లేఖ ను రాసి, ఈ విమానాశ్రయం పథకాన్ని స్తంభింప చేయాలి అని చెప్పిందన్నారు. ప్రస్తుతం డబల్ ఇంజన్ గవర్నమెంటు యొక్క ప్రయత్నాల తో మనం ఇదే విమానాశ్రయం తాలూకు నేటి భూమి పూజ కార్యక్రమానికి సాక్షులం అయ్యాం అని ఆయన అన్నారు."మౌలిక సదుపాయాల కల్పన మాకు రాజనీతి (రాజకీయాల) లో భాగం కాదు గాని అది రాష్ట్ర నీతి (జాతీయ విధానం) లో భాగంగా ఉంది. పథకాలు నిలచిపో కుండా, లేదా అసంపూర్ణ స్థితిలో ఉండిపోకుండా గాని, లేదా మార్గాన్నుంచి విడివడడం గాని జరగకుండా చూడాలని మేం తగిన జాగ్రతలను తీసుకొంటున్నాం. మౌలిక సదుపాయాల సంబంధి పనులు అనుకొన్న కాలం లోపు పూర్తి అయ్యేటట్లుగా పూచీపడడం కోసం మేం యత్నిస్తున్నాం" అని ప్రధాన మంత్రి అన్నారు.

మన దేశం లో కొన్ని రాజకీయ పక్షాలు వాటి స్వార్థ ప్రయోజనాలే ఎప్పటికీ పరమం గా ఎంచుతూ వచ్చాయి అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. "ఈ మనుషుల ఆలోచన విధానం స్వీయ ప్రయోజనాలు, వారి యొక్క మరియు వారి కుటుంబం యొక్క అభివృద్ధి ఒక్కటే అన్న చందంగా ఉండింది. కాగా, మేం దేశ ప్రజలకు అగ్ర తాంబూలం అనే భావన ను అనుసరిస్తాం. సబ్ కా సాథ్-సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్-సబ్ కా ప్రయాస్ అనేది మా మంత్రం గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రభుత్వం చేపట్టిన ఇటీవలి కార్యక్రమాల ను గురించి ప్రధాన మంత్రి ఒక్కటొక్కటి గా వివరించారు. ఆయన 100 కోట్ల వ్యాక్సీన్ డోజుల తాలూకు మైలురాయి ని గురించి, 2070వ సంవత్సరం కల్లా నెట్ జీరో గోల్ తాలూకు దృఢ సంకల్పాన్ని గురించి, కుశీనగర్ విమానాశ్రయాన్ని గురించి, ఉత్తర్ ప్రదేశ్ లో 9 మెడికల్ కాలేజీల ను గురించి, మహోబా లో కొత్త ఆనకట్ట తో పాటు సేద్యపు నీటి పారుదల పథకాల ను గురించి, ఝూంసీ లో డిఫెన్స్ కారిడార్ ను గురించి, ఆ కారిడార్ సంబంధి పథకాల ను గురించి, పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్- వే ను గురించి, జన్ జాతీయ గౌరవ్ దివస్ ను నిర్వహించడం గురించి, భోపాల్ లో ఆధునిక రైల్ వే స్టేశన్ ను గురించి, మహారాష్ట్ర లోని పంఢర్ పుర్ లో జాతీయ రాజ మార్గాన్ని గురించి, మరి అలాగే ఈ రోజు న నోయెడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గురించి ప్రస్తావించారు.

## బీజేపీకి ఎవరూ ఓటేయొద్దు : రాకేశ్ టికాయత్

హైదరాబాద్, నవంబర్ 25:: కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీపై కిసాన్ సంయుక్త మోర్చా నేత రాకేశ్ టికాయత్ ధ్వజమెత్తారు. రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న బీజేపీకి ఎవరూ ఓటేయొద్దు అని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీకి సంయుక్త కిసాన్ మోర్చా ఎప్పటికీ మద్దతు ఇవ్వదు అని తేల్చిచెప్పారు.

హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ఆలిండియా రైతు పోరాట సమన్వయ సమితి ఆధ్వర్యంలో రైతులు గురువారం ధర్నా నిర్వహించారు. రైతుల ఉద్యమానికి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాకు కిసాన్ సంయుక్త మోర్చా నేత రాకేశ్ టికాయత్ హాజరై ప్రసంగించారు.

ఉద్యమంలో మరణించిన రైతులకు కేంద్రం పరిహారం చెల్లించాలి అని టికాయత్ డిమాండ్ చేశారు. రైతు ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. 3 లక్షలు సాయం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. అన్ని రాష్ట్రాలు ముందుకు వచ్చి రైతులకు అండగా నిలవాలన్నారు. ప్రతి పంటకు కనీస మద్దతు ధర కల్పించేలా చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి కేంద్రం కమిటీ వేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు రద్దుపై ప్రధాని సమాధానం చెప్పాలన్నారు. విత్తన బిల్లు తేకుండా ప్రయివేటు కంపెనీలకు కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు. తమ డిమాండ్లను కేంద్రం అంగీకరిస్తేనే ఇండ్లకు వెళ్తామన్నారు. తమ డిమాండ్లను ఒప్పుకోకుంటే ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. భాష వేరైనా మన భావన ఒక్కటే అని అన్నారు. ఢిల్లీలో ఏడాది పాటు ఉద్యమం కొనసాగడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. సాగు చట్టాల రద్దుపై తమకు సందేహాలు ఉన్నాయని టికాయత్ తెలిపారు.

### ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో మోదీ సర్కార్

మోదీ సర్కారు ప్రజల ప్రభుత్వం కాదు అని రాకేశ్ టికాయత్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో మోదీ సర్కార్ కొనసాగుతోందన్నారు. అదానీ, అంబానీ ఆదేశాలతోనే కేంద్రం నడుస్తోంది. కార్పొరేట్ల లబ్ధికి మోదీ ప్రభుత్వం తాపత్రయపడుతోందని టికాయత్ స్పష్టం చేశారు.

# సీబీఐ, ఈడీ డైరెక్టర్ల పదవీకాలం పొడగింపుపై 'సుప్రీం' విచారణ

న్యూఢిల్లీ, నవంబర్ 25:: సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్), ఈడీ (ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) డైరెక్టర్ల పదవీకాలం పొడగింపుపై సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది. సీబీఐ, ఈడీ డైరెక్టర్ల పదవీకాలాన్ని ఐదేళ్ల పాటు పొడగిస్తూ ఇటీవల కేంద్రం ఆర్డినెన్స్ జారీ చేసిన విషయం తెలిసిందే.

ఈ ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ ఎంఎల్ శర్మ పిటిషన్ దాఖలు చేశారు. ఆర్డినెన్స్‌పై సత్వరమే విచారణ చేపట్టాలని కోర్టును కోరారు. పిటిషన్ విచారణ తేదీని త్వరలోనే నిర్ణయిస్తామని సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు.

కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమని, ఏకపక్షమని పిటిషనర్ ఆరోపించారు. సభలో మెజారిటీ లేకుండా ఆర్డినెన్స్ జారీ చేసే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు.

ఇదిలా ఉండగా.. సీబీఐ, ఈడీ డైరెక్టర్ల పదవీకాలాన్ని పొడగిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ సైతం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కాంగ్రెస్ నేత రణదీప్ సూర్జేవాలా ఆర్డినెన్స్‌పై పిటిషన్ దాఖలు చేశారు. ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలని కోరారు.

అలాగే టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా కూడా పిటిషన్ దాఖలు చేశారు.

## డిసెంబర్ 4న సంపూర్ణ సూర్యగ్రహణం.. భారత్‌లో కనిపిస్తుందా?

న్యూఢిల్లీ, నవంబర్ 25: ఈ ఏడాది చివరి సూర్యగ్రహణం డిసెంబర్ 4న సంభవించనున్నది. ఈ సూర్య గ్రహణం అంటార్కిటికా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికాలో కనిపిస్తుందని, అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదని ఖగోళ నిపుణులు తెలిపారు. భారత కాలమాన ప్రకారం వచ్చే నెల 4న ఉదయం 10.59గంటలకు ప్రారంభమై.. మధ్యాహ్నం 3.07 గంటలకు ముగియనున్నది. సూర్యుడు.. భూమికి మధ్య చంద్రుడు రావడం వల్ల చంద్రుడి నీడ భూమిపై పడినప్పుడు సూర్య గ్రహణం ఏర్పడుతుందని అందరికి తెలిసిందే.

ఈ ఏడాది నాలుగు గ్రహణాలుండగా.. రెండు చంద్రగ్రహణాలు, మరో రెండు సూర్యగ్రహణాలున్నాయి. ఈ మే 26న తొలి, నవంబర్ 19న రెండో చంద్రగ్రహణం ఏర్పడింది. జూన్ 10న తొలి సూర్యగ్రహణం ఏర్పడగా.. వచ్చే నెలలో మరో సూర్యగ్రహణం సంభవించనున్నది. ఈ నెల 19న 580 సంవత్సరాల తర్వాత సుదీర్ఘకాల అరుదైన పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడింది.ఫిబ్రవరి 18న, 1440లో ఈ తరహా చంద్రగ్రహణం ఏర్పడగా.. మళ్లీ 2669 సంవత్సరంలో ఫిబ్రవరి 8న ఈ సుదీర్ఘమైన గ్రహణం కనిపిస్తుందని ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. వచ్చే ఏడాది నాలుగు గ్రహణాలు సంభవించనుండగా.. ఇందులో రెండు సూర్యగ్రహణాలు, రెండు చంద్రగ్రహణాలున్నాయి. రెండు సంపూర్ణ చంద్రగ్రహణాలు మాత్రమే భారత్‌లో కనిపించనున్నాయి.

# నాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది : సి.పార్థసారథి



హైదరాబాద్, నవంబర్ 25: నాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని రాష్ట్ర ఎలక్షన్ కమిషర్ సి.పార్థసారథి అన్నారు. రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ కార్యాలయంలో 'అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్-2021' ఇన్విటేషన్‌ని అభినయ థియేటర్ ట్రస్ట్ ప్రధాన సలహాదారు, రాష్ట్ర ఎలక్షన్ కమిషర్ సి.పార్థసారథి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5వ శతాబ్దంలో ఉజ్జయినిలో శూద్రకుడు 'మృచ్ఛకటికం' నాటకం రాశాడని చరిత్ర చెబుతోంది.

అంతటి పురాతన చరిత్ర ఉన్న నాటక రంగం ఈ రోజు క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటుందన్నారు. కరోనా నాటకరంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది.

మొత్తం కళారంగమే కుదేలు అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

చదువుకోనే పిల్లలకు నాటకం అలవాటు చేస్తే వారికి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని సూచించారు. పిల్లలకి నాటకం పట్ల అభిరుచి కలిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. అభినయ రంగస్థల ట్రస్టు గత 16 సంవత్సరాలుగా (2006 నుంచి 2021 వరకు) థియేటర్ ఫెస్టివల్ నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

రంగస్థల కళలను, కళాకారులను ప్రోత్సహించడంలో అభినయ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, అందుకు వారిని అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అభినయ థియేటర్ ట్రస్ట్ అధ్యక్షుడు అభినయ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఐసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, నవంబర్ 25: టీఎస్ ఐసెట్-2021 ప్రవేశాలకు సంబంధించి ప్రత్యేక విడత కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి గురువారం విడుదల చేసింది. ఈ నెల 28, 29న ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుకింగ్స్ చేసుకోవాలి. 29న ధ్రువ పత్రాలను పరిశీలించనున్నారు. ఈ రెండు రోజుల్లో వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలి.ఈ నెల 30న ఎంబీఏ, ఎంసీఏ ప్రత్యేక విడత సీట్లను కేటాయించనున్నారు. అదే రోజు స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు. ఇక సీట్లు పొందిన అభ్యర్థులు డిసెంబర్ 1వ తేదీ లోపు సంబంధిత కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి, ట్యూషన్ ఫీజు చెల్లించాలి.

## ఢిల్లీలో పరుగులు పెట్టిన డ్రైవర్‌లెస్ మెట్రో

న్యూఢిల్లీ, నవంబర్ 25: దేశ రాజధాని ఢిల్లీ మెట్రో పింక్‌లైన్ కారిడార్‌లో డ్రైవర్‌లెస్ మెట్రో సర్వీస్ పరుగులు పెట్టింది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి హర్దీప్‌సింగ్ పూరి, ఢిల్లీ రవాణాశాఖ మంత్రి కైలాష్ గెహ్లాట్ 59 కిలోమీటర్ల పొడవైన పింక్ లైన్ (మజ్లిస్ పార్క్ ? శివ్ విహార్)లో డ్రైవర్‌లెస్ మెట్రో రైలు ఆపరేషన్ (ఊ) ప్రారంభించారు. దీంతో ఢిల్లీ మెట్రో పూర్తి ఆటోమేటిక్ నెట్‌వర్క్ విస్తీర్ణం 97 కిలోమీటర్లకు పెరిగింది.

ఇది ప్రపంచంలో నాల్గో అతిపెద్ద, భారత్‌లో ఏకైక డ్రైవర్‌లెస్ మెట్రో ఆపరేషన్ నెట్‌వర్క్ కాగా.. ఈ సదుపాయం ఉన్న ప్రపంచంలోని పలు దేశాల సరసన భారత్ నిలిచింది. ఇంతకు ముందు మెజెంటా లైన్‌లో డీఓటీ సదుపాయాన్ని గతేడాది ప్రవేశపెట్టారు. పింక్‌లైన్ మొత్తం 58.43 కిలోమీటర్లు కాగా.. 38 స్టేషన్లు ఉన్నాయి. ఇందులో 26 ఎలివేటెడ్, 12 భూగర్భ స్టేషన్లున్నాయి. మార్చి 2018 నుంచి ఆగస్ట్ 2021 వరకు ఐదు దశల్లో పింక్‌లైన్ కారిడార్‌లోని వివిధ విభాగాల్లో మెట్రో సర్వీసులు ప్రారంభమయ్యాయి.

# టీఆర్ఎస్ ఎమ్మెల్సీగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవం

వరంగల్, నవంబర్ 25:: వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవాన్ని ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి 14 మంది నామినేషన్లు దాఖలు చేయగా స్క్రూటినీలో 10 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన నలుగురిలో టీఆర్ఎస్ అభ్యర్థి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఒకరు. మిగతా ముగ్గురు స్వతంత్రులు కాగా, వీరు కూడా తమ నామినేషన్లను గురువారం ఉపసంహరించుకున్నారు. దీంతో టీఆర్ఎస్ అభ్యర్థి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఏగక్రీవంగా ఎన్నికయ్యారు.

# స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి కరోనా

హైదరాబాద్, నవంబర్ 25: శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి కరోనా వైరస్ సోకింది.

సాధారణ పరీక్షల్లో భాగంగా బుధవారం రాత్రి కరోనా టెస్టు చేయించుకున్నాని, అందులో పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని చెప్పారు. తనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేనప్పటికీ వైద్యుల సూచనల మేరకు దవాఖానలో చేరానని తెలిపారు. గత కొన్నిరోజులుగా తనను కలిసిన, సన్నిహితంగా ఉన్నవారు కరోనా పరీక్షలు చేయించుకోవాలని, తగిన జాగ్రత్తలతో హోమ్ ఐసోలేషన్‌లో ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతున్నారు.

# మంత్రాల పేరుతో అక్కాచెల్లెళ్లపై అత్యాచారం

హైదరాబాద్ : నగరంలోని పాతబస్తీలో దారుణం చోటు చేసుకుంది. మంత్రాల పేరుతో ఓ బాబా.. ఇద్దరు అక్కాచెల్లెళ్లపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనారోగ్యానికి గురైన తల్లిని కాపాడుకునేందుకు ఓ ఇద్దరు యువతులు.. పాతబస్తీలోని ఓ బాబాను ఆశ్రయించారు. తల్లికి వైద్యం చేస్తూనే.. ఆమె కుమార్తెలపై బాబా కన్నేశాడు. కామంతో రగిలిపోయాడు. అక్కాచెల్లెళ్లపై పలుమార్లు అత్యాచారం చేశాడు. వీరిలో ఒకరికి పెళ్లి కాగా, ఆమెకు విడాకులు కూడా ఇప్పించి దారుణాలకు పాల్పడ్డాడు. ఆ వివాహితపై బాబా కుమారుడు కూడా అత్యాచారం చేశాడు. అక్కాచెల్లెళ్లను మానసికంగా, శారీరకంగా వేధించడమే కాకుండా, ఆర్థికంగా కూడా కుంగదీశాడు బాబా. బాధిత యువతుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాబాతో పాటు అతని కుమారుడిని పోలీసులు అరెస్టు చేశారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ మేలగు సినిమా హాస్యము
చాలగ - ప్రజ వెల్ల మెచ్చు - సరణిన చేయుం
జాలన వెంకట్రాముని
'రేలంగి'ని దలచు - మదిన - రేరాజను చున్ !!

(నవంబర్ 26 రేలంగి వెంకట్రామయ్య పుణ్యతిథి..)



-రాధశ్రీ

సెల్: 9494481210


తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ

ధర్మకేతనం సాహిత్య కళాపీఠం (రి.నెం.663/2017)

సంయుక్త నిర్వహణలో

కవి ఎన్వీ రఘువీర్ ప్రతాప్ రచించిన "గజల్ జోత్స్న" పుస్తకావిష్కరణ మరియు అవార్డుల ప్రధానోత్సవ సభ

తేది : 29-11-2021 సోమవారం, సా॥ 6.00 గం.లకు, వేదిక : రవీంద్రభారతి సెమినార్ హాల్, హైదరాబాద్.

బ్రహ్మశ్రీ నారాయణదాసు శ్రీరామాచార్యులు స్మారక సాహితీ పురస్కారం - 2020
స్వీకర్త : విద్వత్‌కవి సాహితీ సుధానిధి డా॥ తిరుమల శ్రీనివాసాచార్య గారు

శ్రీమతి నారాయణదాసు వేంకటశేషమ్మ స్మారక పురస్కారం - 2019
స్వీకర్త : డా॥రాధ సారంగ పాణి గారు
హెచ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజిక్ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

శ్రీమతి నారాయణదాసు వేంకటశేషమ్మ స్మారక పురస్కారం - 2020
స్వీకర్త : ప్రఖ్యాత నవలారచయిత్రి శ్రీమతి పోల్కంపల్లి శాంతాదేవి గారు

కార్యక్రమం

సభాధ్యక్షులు : శ్రీ సారిపల్లి కొండల్ రావు, సాంస్కృతిక బంధు

ముఖ్య అతిథి - ఆవిష్కర్త : డా. కె.వి. రమణాచారి, విశ్రాంత ఐ.ఏ.యస్. అధికారి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

విశిష్ట అతిథి : డా॥ మామిడి హరికృష్ణ, సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ

ప్రత్యేక అతిథి, పుస్తక సమీక్షకులు : శ్రీ బిక్కి కృష్ణ, సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ కవి, విమర్శకులు

గౌరవ అతిథులు : శ్రీ బైస దేవదాస్, నేటి నిజం పత్రిక సంపాదకులు; శ్రీ సూరారం శంకర్, ప్రముఖ గజల్ కవి

ఆత్మీయ అతిథులు : శ్రీ పొత్తూరి సుబ్బారావు సాహితీ కిరణం సంపాదకులు; శ్రీ అవుసుల భానుప్రకాశ్ అవధాని; శ్రీ జె. రామకృష్ణరాజు ప్రముఖ కవి; శ్రీ ఇరువింటి వెంకటేశ్వరశర్మ ప్రముఖ కవి

ప్రముఖ కవులచే కవిసమ్మేళనం

శ్రీమతి శైలజా మిత్ర, శ్రీమతి శిష్టామాధవి, శ్రీమతి సుధారాణి, శ్రీమతి వాసిరెడ్డి మల్లీశ్వరీ, డా॥ గడ్డం శ్యామల, శ్రీమతి శశిబాల, శ్రీమతి పి.వి. సుజాత, శ్రీమతి రాజేశ్వరీ, శ్రీమతి పున్న విజయలక్ష్మీ, శ్రీమతి అరుణ కుమారి, శ్రీమతి గూడూరు విజయ లక్ష్మీ, శ్రీమతి వీణ, శ్రీ సిరికొండ నరసింహరాజు, శ్రీ ఉదయబాబు కొత్తపల్లి, శ్రీ మధుసూదన శర్మ, శ్రీ గన్నోజు శ్రీనివాసాచారి, శ్రీ కావ్యసుధ, శ్రీ కపిలవాయి అశోక్ బాబు, శ్రీ కామేశ్వరరావు, శ్రీ జెల్ది విద్యాధర్ రావు, శ్రీ అబ్దుల్ రషీద్, డా॥ ఎం. నాగేశ్వరరావు, శ్రీ సుతారపు వెంకటనారాయణ, శ్రీ ప్రతాపవెంకట సుబ్బారావు, డా॥ హన్మంత రెడ్డి

సభాసమన్వయం: శ్రీ పెద్దూరి వెంకటదాసు

ఆహ్వానం: ఎన్వీ రఘువీర్ ప్రతాప్, సెల్ : 9440551552

# రాజ్యాంగానికి రక్షణ కావాలి?!

## (26 నవంబర్ "భారత రాజ్యాంగ దినోత్సవం" సందర్భంగా)

26 నవంబర్ 1949న భారత రాజ్యాంగాన్ని చట్టసభ ఆమోదించిన శుభ సందర్భంగా ప్రతియేట 26 నవంబర్ రోజున "భారత రాజ్యాంగ లేదా భారత చట్ట లేదా సంవిధాన్ దినోత్సవం" ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఇదే భారత రాజ్యాంగం 26 జనవరి 1950న అమలులోకి వచ్చింది. 11 అక్టోబర్ 2015 రోజున రాజ్యాంగ నిర్మాత డా: బి ఆర్ అంబేద్కర్ 125వ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో రాజ్యాంగ దినం జరుపుకుంటున్నాం. అంతకు పూర్వం 26 నవంబర్‌ను జాతీయ చట్ట దినోత్సవం (నేషనల్ లా డే)గా పాటించేవారు. దేశానికి ఆయువు రాజ్యాంగం. శాంతియుత సహజీవనసారాన్ని బోధించేది రాజ్యాంగం. భారత రాజ్యాంగం పట్ల ప్రజలు, యువత మరియు విద్యార్థినీవిద్యార్థుల్లో సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు మాక్ పార్లమెంట్ నిర్వహణ లక్ష్యాలతో రాజ్యాంగ దినం నిర్వహిస్తారు.

సంఘ సంస్కర్త, నిబద్ధతగల రాజకీయ నాయకుడు, మేధావి, న్యాయకోవిదుడు, భారత రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ డా: అంబేద్కర్‌ను రాజ్యాంగ పితామహుడిగా కొనియాడడం మనందరి కనీస బాధ్యత అని మరువరాదు. భారత రాజ్యాంగ ఉపోద్ఘాతం (ప్రయాంబుల్)లో పొందుపరిచిన పౌరుల హక్కులు మరియు బాధ్యతలను పాటిస్తూ, దేశభక్తిపరులుగా నిరూపించుకోవాలి. అందరికి సమన్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాలను కల్పించిన రాజ్యాంగమే ప్రజలకు పవిత్రగ్రంథం కావాలి.

భారత రాజ్యాంగం గీసిన గీతను దాటిన వారు నేరస్థులుగా శిక్షార్హులు అవుతారు. రాజ్యాంగం నిర్మాతలు సూచించిన మార్గం, రాజ్యాంగంలోని విలువలు మరియు స్ఫూర్తితో ముందుకు సాగిన జనులు జాతి నిర్మాతలుగా పరిగణించబడతారు.

370 ఆర్టికల్ తొలగించన తరువాత 70వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జమ్ము కాశ్మీర్ రాష్ట్రం తొలిసారి 26 నవంబర్ 2020న నిర్వహించుకొనుటకు ఉత్సాహపడుతున్నది.

భారత రాజ్యాంగం సూచించిన బాధ్యతలను నిర్వహించిన వారే హక్కులను అనుభవించుటకు అర్హులు మరియు అసలైన దేశభక్తులని తెలుసుకుందాం. ఏ విషమ పరిస్థితిలోనైనా రాజ్యాంగ పరిధి దాటరాదు.

ప్రస్తుత సమాజంలో నెలకొన్న అరాచకాలు, అక్రమాలు, అన్యాయాలు, ఆర్థిక అసమానతలు, కులమత వివక్షలు, హత్యారాజకీయాలు, నేర చరిత్రగల సభ్యులు చట్టసభల్లో ప్రవేశాలు, అవినీతిరాజ్యమేలే కార్యాలయాలు, అక్రమార్జనలు లాంటి అనేక అవలక్షణాలు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతాలుగా, దేశాభివృద్ధికి శరాఘాతాలుగా మరియు శాంతి భద్రతలను అవరోధాలుగా నిలుస్తుండటం అతి విచారకరం.

ప్రజాప్రతినిధుల లంచావతారాలు, రోజుల్లో కోట్లు గడించడాలు బహిరంగ రహస్యం అయిన రోజుల్లో అవినీతి అధికారుల బాగోతాలు అగ్నికి ఆజ్యం పోస్తున్నాయి. చివరికి న్యాయవ్యవస్థ కూడా అవినీతి ఆరోపణలతో సతమతమవుతున్న రోజుల్లో రాజ్యాంగ స్ఫూర్తి నేతిబీరలో నెయ్యి అయ్యిందని బాధ్యతగల పౌరులు బాధపడుతున్న కాలమిది.



అవినీతి అంతటా కోవిడ్-19 అంటువ్యాధిలా వ్యాపించక ముందే భారతావని భాగ్యాన్ని తిరిగి లిఖిద్దాం. మనిషికి ప్రాణవాయువు ఎంత ముఖ్యమో రాజ్యానికి రాజ్యాంగం అంతే ప్రధానమని పదిల పరుచుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# నేడు "జాతీయ పాల దినోత్సవం" నిర్వహించనున్న పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ

న్యూఢిల్లీ, నవంబర్ 25:పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ 26.11.2021న నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ) క్యాంపస్, ఎన్‌డీడీబీ, టీకే పటేల్ ఆడిటోరియంలో "జాతీయ పాల దినోత్సవం" నిర్వహించనుంది. డాక్టర్ వర్గీస్ కురియన్ (మిల్క్ మ్యాన్ ఆఫ్ ఇండియా) శతాబ్ది జన్మదినోత్సవం జ్ఞాపకార్థం ఈ "జాతీయ పాల దినోత్సవం" నిర్వహించనున్నారు. గుజరాత్‌లోని ఆనంద్‌లో గత డీడీబీ, టీకే పటేల్ ఆడిటోరియంలో ఉదయం 10:00 నుండి మరియు మధ్యాహ్నం 2.00 వరకు కార్యక్రమం జరుగుతుంది.

డాక్టర్ కురియన్ రూపొందించిన ఇతర సంస్థలతో కలిసి నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. జాతీయ పాల దినోత్సవ వేడుకతో పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వారం రోజుల వేడుక ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమల మంత్రి శ్రీ పురుషోత్తం రూపాలా దేశవాళీ పశువులు/గేదెల పెంపకంలో ఉత్తమ పాడి రైతు, ఉత్తమ కృత్రిమ గర్భధారణ సాంకేతిక నిపుణుడు, ఉత్తమ పాల సహకార సంఘం (డీసీఎస్)/ పాల ఉత్పత్తిదారు/ డెయిరీ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ విభాగాలలో విజేతలకు జాతీయ గోపాల్ రత్న అవార్డులను ప్రదానం చేయనున్నారు. ప్రతిష్ఠాత్మక జాతీయ గోపాల్ రత్న అవార్డుల విజేతలకు సత్కారాలతో పాటు శ్రీ పర్షోత్తమ్ రూపాలా గుజరాత్‌లోని ధామ్‌రోడ్ మరియు కర్ణాటకలోని హెస్సెర్‌గట్టలో ఏర్పాటు చేసిన వివిధ ఐవీఎఫ్ ల్యాబ్‌ను, స్టార్ట్-అప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0 కూడా మంత్రి ప్రారంభిస్తారు.

# భారతదేశంలో పేరోల్ రిపోర్టింగ్ - ఒక అధికారిక ఉపాధి దృక్పథం

న్యూఢిల్లీ, నవంబర్ 25:సెప్టెంబర్, 2017 నుండి సెప్టెంబరు, 2021 మధ్య కాలానికి సంబంధించి.. దేశంలోని ఉపాధి ఔట్‌లుక్ సంబంధించి గణాంకాలు, పథకాల అమలు శాఖ పరిధిలోని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) పేరోల్ రిపోర్టింగ్ వివరాలను వెల్లడించింది. సెప్టెంబర్, 2017 నుండి సెప్టెంబరు, 2021 వరకు నిర్దిష్ట ప్రభుత్వ ఏజెన్సీల వద్ద ఉన్న పరిపాలన రికార్డుల ఆధారంగా.. నిర్దిష్ట పురోగతిని అంచనా వేసేందుకు వీలుగా వివిధ కోణాలలో ఎన్ఎస్ఓ ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది. దీనికి సంబంధించినవివరణ దీనికి జోడించబడింది.

# విద్యుత్తు పంపిణీ, రిటైల్ సప్లయ్ బిజినెస్‌ల ప్రైవేటీకరణకు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 25:కేంద్ర పాలిత దాద్ రా ఔ నగర్ హవేలీ మరియు దమన్ ఔ దీవ్ (డిఎన్ హెచ్ ఔ డిడి) లో విద్యుత్తు పంపిణీ వ్యాపారాన్ని ప్రైవేటు పరం చేయడం కోసం ఒక కంపెనీ ని (స్పెశల్ పర్పస్ వెహికల్) ఏర్పాటు చేయడం, అత్యధిక వేలంపాటదారు కు కొత్త గా ఏర్పాటైన కంపెనీ తాలూకు ఎక్విటీ శేర్ లను విక్రయించడం తో పాటు ఉద్యోగుల బాధ్యతల ను నెరవేర్చడం కోసం ట్రస్టు ( ట్రస్టు ల) ఏర్పాటు కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది.

ప్రస్తావిత ప్రైవేటీకరణ ప్రక్రియ, డిఎన్ హెచ్ ఔ డిడి కి చెందిన 1.45 లక్షల కు పైగా వినియోగదారుల కు ఉత్తమ సేవల ను అందించడమే కాక పంపిణీ లో కార్యకలాపాల పరం గా కార్య కుశలత సంబంధి వాంఛనీయ పరిణామాలను పూర్తి చేస్తుంది. దేశం అంతటా ఇతర సేవా ప్రదాత కంపెనీల కై అనుకరించడానికి వీలు ఉండేటటువంటి ఒక నమూనా ను ప్రసాదిస్తుంది. దీని ద్వారా విద్యుచ్ఛక్తి పరిశ్రమ లో పోటీ మరింత పెరుగుతుంది కూడా. విద్యుత్తు పరిశ్రమ కు బలం అందుతుంది. దీనికి అదనం గా, బకాయి పడ్డ ధనరాశి ని వసూలు చేసుకోవడం లో సైతం తోడ్పాటు లభిస్తుంది.నిర్మాణాత్మకమైన సంస్కరణ ల మాధ్యమం ద్వారా భారతదేశాన్ని స్వయంసమృద్ధం గా తీర్చిదిద్దడం కోసం భారత ప్రభుత్వం 2020వ సంవత్సరం మే నెల లో 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్' ను ప్రకటించింది. విద్యుత్తు పంపిణీ సేవా ప్రదాత కంపెనీ ల ప్రైవేటీకరణ మార్గం లో ముందుకుపోతూ కేంద్ర పాలిత ప్రాంతాల లో విద్యుత్తు పంపిణీ, ఇంకా రిటైల్ సప్లయ్ లను మెరుగుపరచడం అనేది సంస్కరణల పరం గా ప్రముఖమైన ఉపాయాల లో ఒకటి గా ఉంది. దీని ద్వారా విద్యుత్తు వితరణ లో ప్రైవేటు రంగాని కి ఉన్నటువంటి దక్షత తాలూకు ప్రయోజనాల ను పొందడం వీలుపడుతుంది.పూర్ణ యాజమాన్యం ప్రభుత్వాని కి ఉండేటట్లు ఒక సింగల్ డిస్ట్రిబ్యూశన్ కంపెనీ ని డిఎన్ హెచ్-డిడి పవర్ డిస్ట్రిబ్యూశన్ కార్పొరేశన్ లిమిటెడ్ పేరు తో నెలకొల్పడం జరుగుతుంది. అలాగే కొత్త గా ఏర్పాటు చేసిన కంపెనీ లోకి బదిలీ అయ్యే ఉద్యోగుల సేవ ల, ప్రయోజనాల నిర్వహణ కు గాను ట్రస్టు (ట్రస్టు ల) ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. దాద్ రా ఔ నగర్ హవేలీ మరియు దమన్ ఔ దీవ్ విద్యుత్తు (పునర్ వ్యవస్థీకరణ మరియు సంస్కరణ ల) బదిలీ పథకం, 2020 ప్రకారం కొత్త గా ఏర్పాటు అయిన కంపెనీ కి ఆస్తుల ను, అప్పుల ను, ఉద్యోగులు మొదలైన వాటి ని బదిలీ చేయడం జరుగుతుంది.

# మనిషి ప్రాణానికి విలువనిచ్చే ప్రభుత్వం మాది-జగన్

అమరావతి, నవంబర్ 25:చిత్తశుద్ధితో పని చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు..వైద్యరంగం అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మనిషి ప్రాణానికి విలువనిచ్చే ప్రభుత్వం మాది అని అన్నారు. ప్రతి ఒక్క ప్రాణాన్ని నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. కొత్తగా 16టీచింగ్ ఆసుప్రతులు నెలకొల్పుతామన్నారు. మూడు చోట్ల చిన్న పిల్లల కోసం ప్రత్యేక హాస్పటల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కరోనాని ఆరోగ్య శ్రీ లో చేర్చిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అని చెప్పారు.

# ఢిల్లీ మెట్రో పింక్ లైన్‌లో డ్రైవర్ రహిత రైలు కార్యకలాపాలను ప్రారంభించిన శ్రీ హర్దీప్ ఎస్ పూరి

న్యూఢిల్లీ, నవంబర్ 25:ఢిల్లీ మెట్రో పింక్ లైన్‌లో డ్రైవర్ రహిత రైలు కార్యకలాపాలను (యూటీఓ) కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హర్దీప్ ఎస్ పూరి ఈ రోజు విర్చువల్ విధానంలో జాతీయ రాజధాని ఢిల్లీ ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి శ్రీ కైలాష్ గెహ్లాట్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ దుర్గా శంకర్ మిశ్రా ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ మంగు సింగ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ పూరీ డ్రైవర్ రహిత రైళ్ల నిర్వహణతో భారతదేశ చరిత్రలో మరో ఘట్టం ఆవిష్కృతమైందని అన్నారు. డ్రైవర్ రహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్న రైళ్లలో అతి పెద్ద సంస్థగా ఢిల్లీ మెట్రో త్వరలో గుర్తింపు పొందుతుందని అన్నారు. ఢిల్లీ మెట్రో డ్రైవర్ రహిత రైళ్ల కార్యకలాపాలను 2020 డిసెంబర్ లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఢిల్లీ మెట్రోలో తొలిసారిగా మెజెంటా లైన్ లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రానున్న 11 నెలల్లో 59 కిలోమీటర్ల పొడవునా డ్రైవర్ అవసరం లేని రైళ్లు నడుస్తాయని శ్రీ పూరీ వివరించారు. డ్రైవర్ రహిత రైలు సేవలను ప్రారంభించిన ఢిల్లీ మెట్రో, జాతీయ రాజధాని ప్రాంత ప్రభుత్వాన్ని శ్రీ పూరీ అభినందించారు. ఈ చర్యతో అందరికీ అందుబాటులో ఉండే సురక్షిత, సుస్థిర ప్రజా రవాణా వ్యవస్థను రూపొందించడానికి జరుగుతున్న ప్రయత్నాలు వేగం పుంజుకుంటాయని అన్నారు. సాంకేతిక రంగంలో దేశం కలిగి ఉన్న సామర్ధ్యానికి ఢిల్లీ మెట్రో ప్రవేశ పెట్టిన డ్రైవర్ రహిత రైళ్లు నిదర్శనంగా వుంటాయని మంత్రి అన్నారు. ఈ ప్రాంత సామజిక ఆర్థిక పురోభివృద్ధికి ఈ చర్య సహకరిస్తుందని అన్నారు. ఢిల్లీ ప్రాంత ప్రజలు, ఇతర ప్రయాణీకులకు మరిన్ని మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని శ్రీ పూరీ పేర్కొన్నారు.

ప్రస్తుతం ఢిల్లీ మెట్రో 96.7 కిలోమీటర్ల మార్గంలో డ్రైవర్ రహిత రైళ్లను నిర్వహిస్తోంది. ప్రపంచంలో డ్రైవర్ రహిత పరిజ్ఞానంతో రైళ్లను నిర్వహిస్తున్న నాల్గవ అతి పెద్ద సంస్థగా గుర్తింపు పొందిందని శ్రీ పూరీ వెల్లడించారు. ఈ ఘనత కేవలం ఢిల్లీ మెట్రో కి మాత్రమే కాకుండా యావత్ దేశానికి గర్వకారణం అని మంత్రి అన్నారు. పట్టణ ప్రాంతాల్లో సౌకర్యాలను అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం చర్యలను అమలు చేస్తున్నదని మంత్రి అన్నారు. కోవిడ్-19కి ముందు ప్రతి రోజు దాదాపు 65 లక్షల మంది ఢిల్లీ మెట్రో సేవలను ఉపయోగించుకున్నారని ఆయన అన్నారు. త్వరలో మెట్రో లో ప్రయాణిస్తున్న ప్రయాణికుల సంఖ్య మరింత పెరుగుతుందన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరగడంతో రోడ్లపై తిరుగుతున్న వాహనాల సంఖ్య తగ్గిందని, దీనితో కాలుష్య సమస్య కూడా తగ్గిందని శ్రీ పూరీ అన్నారు.

ఉత్తర ఢిల్లీని దక్షిణ ఢిల్లీ తో కలిపే మార్గాలలో మెట్రో లైన్ లో ఇది ప్రధానమైనదని గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ దుర్గా శంకర్ మిశ్రా తెలిపారు. డ్రైవర్ రహిత రైళ్ల నిర్వహణతో ప్రయాణీకులకు మరింత సురక్షిత ప్రయాణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. వ్యవస్థ క్రమబద్ధీకరించబడుతుందని, రైళ్లను నడపడానికి డ్రైవర్లు ముందుగా లేచి విధులకు హాజరు కావాల్సిన అవసరం ఉండదని అన్నారు. నూతన పరిజ్ఞానంతో ఒక్క బటన్ నొక్కితే రైలు ప్రారంభం అవుతుందని వ్యాఖ్యానించారు.

ఢిల్లీ మెట్రోలో 59 కిలోమీటర్ల పొడవైన పింక్ లైన్ (మజ్లిస్ పార్క్ నుంచి శివ్ విహార్)లో డ్రైవర్ రహిత రైలు కార్యకలాపాలు (డీటీఓ) ప్రారంభమయ్యాయి. దీనితో ఢిల్లీ మెట్రో పూర్తి ఆటోమేటెడ్ నెట్‌వర్క్ వ్యవస్థ దాదాపు 97 కిలోమీటర్ల వరకు పెరిగింది. ఇది ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద వ్యవస్థగా, దేశంలో తొలి వ్యవస్థగా గుర్తింపు పొందింది. ఢిల్లీ మెట్రో లో డ్రైవర్ రహిత రైలు కార్యకలాపాలు (డీటీఓ) 2020లో మెజెంటా లైన్‌లో ప్రారంభమయ్యాయి. పూర్తిగా ఆటోమేటెడ్ మెట్రో నెట్‌వర్క్‌లను నిర్వహిస్తున్న ప్రపంచంలోని 7% మెట్రోల సరసన ఢిల్లీ మెట్రో చేరింది.

డ్రైవర్ రహిత రైలు కార్యకలాపాల వల్ల రైళ్ల నిర్వహణ సులభతరం అవుతుంది. మానవ తప్పిదాలకు తావు ఉండదు. దీనివల్ల ఎక్కువ రైలు పెట్టెలు అందుబాటులోకి వస్తాయి. డ్రైవర్ రహిత రైలు కార్యకలాపాలు ప్రారంభం కావడంతో ప్రయాణం ప్రారంభానికి ముందు, ప్రయాణం ముగిసిన తరువాత తనిఖీలను నిర్వహించవలసిన అవసరం ఉండదు. దీనితో సిబ్బందిపై పని భారం తగ్గుతుంది. డిపోలలో స్టాబ్లింగ్ లైన్‌లో పార్కింగ్ కూడా యాంత్రిక విధానంలో జరుగుతుంది.

డ్రైవర్ రహిత రైలు కార్యకలాపాల వల్ల ఇప్పటికే ఢిల్లీ మెట్రో ప్రయోజనాలు పొందడం ప్రారంభించింది. ఈ మార్గంలో కోచ్‌ల లభ్యత పెరిగింది. కార్యకలాపాలను ప్రారంభించడానికి ముందు రైళ్లను ప్రతిరోజు విస్తృతంగా తనిఖీ చేయడంతో మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలు లేకుండా పోయాయి. మరింత ఎక్కువ మార్గంలో డ్రైవర్ రహిత రైలు కార్యకలాపాలు ప్రారంభం అయితే మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయి. డ్రైవర్ రహిత రైలు కార్యకలాపాలలో రైళ్లను పురాతన పద్ధతుల్లో కాకుండా ఆధునిక విధానాలతో తనిఖీ చేయడం జరుగుతుంది. దీనితో రైళ్ల నిర్వహణా సమయం కూడా ఆదా అవుతుంది.

# మేక్ ఇన్ ఇండియా- బొమ్మలతో సురక్షిత ఆటలు పేరుతో వెబినార్ నిర్వహించిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్.

న్యూఢిల్లీ, నవంబర్ 25:ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని , 75 సంవత్సరాల భారతదేశ ప్రగతి, ఇక్కడి ప్రజల విశిష్టసంస్కృతి, వారు సాధించిన విజయాలకు గుర్తుగా భారత ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఆజాదీకా అమృత్ హోత్సవ్ఏ 75 లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ కూడా పాలుపంచుకుంటున్నది. ఇందుకు అనుగుణంగా ఈ సంస్థ సెమినార్లు, వెబినార్లను వివిధ అంశాలపై నిర్వహిస్తున్నది.

ఈ సెమినార్లు, వెబినార్లలో భాగంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, మేక్ ఇన్ ఇండియా- ప్లేయింగ్ సేఫ్ విత్ టాయిస్ అనే అంశంపై 2021 నవంబర్ 23న వెబినార్ నిర్వహించింది.

ఈ వెబనార్‌లో ఆటబొమ్మల తయారీదారులు, ఫిక్కీ, టిఎఐటిఎంఎ, టిఎఐ తదితర సంస్థలు, ఎన్.ఐ.డి, విట్ట ఇంటర్నేషనల్ న్యూల్, సిఎస్ ఐఆర్-ఐఐటిఆర్, పరీక్షా ప్రయోగశాలలైన టియువి, ఐఆర్ ఎం ఎ , ఎస్ జిఎస్ తోపాటు పలు సంస్థలు పాల్గొన్నాయి.

ఆటబొమ్మల తయారీలో, ఆటలలో వాటి డిజైన్ల ప్రాధాన్యత గురించి వక్తలు






వివరించారు. అలాగే పిల్లలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో వాటి పాత్ర ను వివరించారు. అలాగే ఆటబొమ్మల పరీక్షల్లోసేఫ్టీ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

ఈ వెబినార్ లో బొమ్మల తయారీలో ప్రమాణాల స్థిరీకరణ, బిఐఎస్ ప్రమాణాలు, ఆటబొమ్మల రంగంలో నిబంధనలు, దేశంలో తయారైన బొమ్మల ఎగుమతులు, ఆటబొమ్మల తయారీలో ఇటీవలి కాలంలో వచ్చిన నూతన ఆవిష్కరణలు, ఆధునిక పోకడలు వంటి అంశాలను ఈ సందర్భంగా చర్చించారు.

# ప్రధానమంత్రి అధ్యక్షతన 'ప్రగతి' సమీక్ష

న్యూఢిల్లీ, నవంబర్ 25: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ తన అధ్యక్షతన 'ప్రగతి' 39వ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇది చురుకైన పాలన-సకాలంలో అమలు-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంగల 'ఐసీటీ' ఆధారిత బహుళ రంగాల వేదిక.

ఈ సమావేశంలో 8 ప్రాజెక్టులు, ఒక పథకానికి సంబంధించిన 9 చర్చనీయాంశాలున్నాయి. ఈ ఎనిమిది ప్రాజెక్టులలో మూడు రైల్వే మంత్రిత్వశాఖకు చెందినవి కాగా, రోడ్డు రవాణా-రహదారులు, విద్యుత్ మంత్రిత్వశాఖలకు చెందినవి రెండేసి, పెట్రోలియం-సహజవాయువుల శాఖకు చెందినది ఒకటి వంతున ఉన్నాయి. ఎనిమిది రాష్ట్రాలు.. బీహార్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ పరిధిలోని ఈ ఎనిమిది ప్రాజెక్టుల మొత్తం వ్యయం దాదాపు రూ.20,000 కోట్లు. ఖర్చులు పెరిగే అవకాశం లేకుండా సకాలంలో వీటన్నిటినీ పూర్తిచేయాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

ఈ సమీక్షలో భాగంగా 'పోషణ్ అభియాన్'పైన కూడా ప్రధానమంత్రి సమీక్షించారు. ఈ పథకాన్ని ప్రతి రాష్ట్రంలోనూ ఉద్యమం తరహాలో అమలు చేయటంపై ప్రభుత్వాలు పూర్తి శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం కింద బాలల ఆరోగ్యంపై, పౌష్టికతపై స్వయం సహాయ బృందాలుసహా ఇతర స్థానిక సంస్థల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో అవగాహన పెంచడానికి కృషి చేయాలని కోరారు. పౌష్టికాహార కార్యక్రమం ప్రజల్లోకి చేరడంతోపాటు ఆచరణలోకి రావడంలో ఈ కృషి తోడ్పడుతుందని పేర్కొన్నారు.

ఇప్పటిదాకా నిర్వహించిన 38 'ప్రగతి' సమావేశాల్లో రూ.14.64 లక్షల కోట్ల విలువైన 303 ప్రాజెక్టులపై సమీక్ష పూర్తయింది.

# నేషనల్ అప్రెంటిస్ శిప్ ట్రైనింగ్ స్కీమును రాబోయే అయిదు సంవత్సరాల పాటు కొనసాగించడానికి ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 25:నేశనల్ అప్రెంటిస్ శిప్ ట్రైనింగ్ స్కీము లో భాగం గా అప్రెంటిస్ శిప్ ట్రైనింగ్ ను పొందే అప్రెంటిస్ లకు 3,054 కోట్ల రూపాయల మేరకు విద్యార్థివేతనం (స్టయిపెండ్) రూపం లో సాయాన్ని అందించడం జరుగుతుందిపరిశ్రమ, వాణిజ్య సంస్థల ద్వారా రమారమి 9 లక్షల మంది అప్రెంటిస్ లకు శిక్షణ ను ఇవ్వడం జరుగుతుంది

విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని నేశనల్ అప్రెంటిస్ శిప్ ట్రైనింగ్ స్కీమ్ (ఎన్ఎటిఎస్) లో భాగం గా 2021-22 నుంచి 2025-26 వరకు ( 2026 మార్చి 31 వ తేదీ వరకు) అప్రెంటిస్ శిప్ ట్రైనింగ్ ను పొందే అప్రెంటిస్ లకు 3,054 కోట్ల రూపాయల మేరకు విద్యార్థివేతనం (స్టయిపెండ్) రూపేణా సాయాన్ని అందించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం (సిసిఇఎ) సమావేశం ఈ రోజు న సమ్మతి ని తెలిపింది

పరిశ్రమ ద్వారాను, వాణిజ్య సంస్థల ద్వారాను సుమారు గా 9 లక్షల మంది అప్రెంటిస్ లకు శిక్షణ ను ఇ?వవడం జరుగుతుంది. ఎన్ఎటిఎస్ అనేది భారత ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న ఒక ప్రముఖమైన పథకం గా ఉంది. ఈ పథకం అప్రెంటిస్ శిప్ ట్రైనింగ్ ను విజయవంతం గా ముగించిన విద్యార్థుల లో ఉద్యోగ సామర్థ్యాన్ని పెంపొందింప చేయడం లో తోడ్పాటు ను అందించింది.

ఇంజినీరింగ్, మానవ విజ్ఞానశాస్త్రాలు, విజ్ఞానశాస్త్రం, ఇంకా వాణిజ్యం లలో గ్రాడ్యుయేట్ మరియు డిప్లొమా ప్రోగ్రామ్ ను పూర్తి చేసిన అప్రెంటిస్ లకు క్రమానుగతం గా 9,000 రూపాయలు మరియు 8,000 రూపాయల వంతు న ప్రతి నెల విద్యార్థివేతనాన్ని (స్టయిపెండ్ ను) ఇవ్వడం జరుగుతుంది.

రాబోయే అయిదు సంవత్సరాల కాలం లో 3,000 కోట్ల రూపాయల కు పైగా ఖర్చు చేయడాని కి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇది వెనుకటి అయిదు సంవత్సరాల కాలం లో చేసినటువంటి వ్యయం కంటే దాదాపు గా నాలుగున్నర రెట్లు ఎక్కువ గా ఉంది. అప్రెంటిస్ శిప్ కు సంబంధించినటువంటి ఈ వ్యయం లో పెంపుదల అనేది అప్రెంటిస్ శిప్ కు 'జాతీయ విద్య విధానం-2020' లో కట్టబెట్టిన ప్రాధాన్యానికి అనుగుణం గా ఉన్నది.

"సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ - సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" అంశం పై ప్రభుత్వం వహిస్తున్న శ్రద్ధ కు తగినట్లు గా ఎన్ఎటిఎస్ తాలూకు పరిధి ని విస్తరించి, ఇంజినీరింగ్ స్ట్రీమ్ తాలూకు విద్యార్థుల కు అదనం గా మానవ విజ్ఞానశాస్త్రాలు, సైన్స్, ఇంకా వాణిజ్యశాస్త్ర విద్యార్థుల ను కూడా కలుపుకోవడానికి గాను ఈ పథకం యొక్క పరిధి ని మరింత గా విస్తరించడం జరిగింది. కౌశలం సంబంధి ఇకో సిస్టమ్ ను పటిష్టపరుస్తూ నైపుణ్యం స్థాయి యొక్క ప్రమాణాల ను పెంచాలనేది ఈ పథకం యొక్క ఉద్దేశ్యం గా ఉంది. తత్ఫలితం గా ఈ స్కీము రాబోయే అయిదు సంవత్సరాల లో సుమారు గా 7 లక్షల మంది యువతీ యువకుల కు ఉపాధి ని కల్పించగలుగుతుంది.

'ఉత్పత్తి తో ముడిపెట్టిన ప్రోత్సాహకం' (పిఎల్ఐ) లో భాగం గా మొబైల్ మేన్యుఫాక్చరింగ్, చికిత్స ఉపకరణాల తయారీ, ఔషధ నిర్మాణ సంబంధి రంగం, ఎలక్ట్రానిక్స్/సాంకేతిక విజ్ఞా?న సంబంధి ఉత్పత్తులు, ఆటోమొబైల్ రంగం వంటి ప్రవర్ధమాన రంగాల లో అప్రెంటిస్ శిప్ ను ఎన్ఎటిఎస్ అందిస్తుంది.

# కేరళలో నోరో వైరస్ విజృంభన.. అప్రమత్తమయిన కర్ణాటక..

న్యూఢిల్లీ, నవంబర్ 25:ఓ పక్క కరోనాతో అతలాకుతలం అవుతుంటే ..మరోపక్క పలు వైరస్ లతో సతమతమవుతున్నారు జనం. కాగా కేరళలో నోరో వైరస్ కేసులు పెరుగుతున్నాయి. దాంతో పొరుగు రాష్ట్రం కర్ణాటక అప్రమత్తమయింది. సరిహద్దు జిల్లాలు దక్షిణ కన్నడ, కొడుగు, ఉడుపి, ఉత్తరకన్నడలో అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎటువంటి అలసత్వం వద్దని, అనుమానిత లక్షణాలుంటే వైద్య పరీక్షలు చేయించాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నోరో వైరస్‌తో బాధపడుతున్న వారిలో వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం లక్షణాలు ఉన్నాయని వైద్య అధికారులు వెల్లడించారు.

నీరు, ఆహారం ద్వారానే ఈ వైరస్ వ్యాపిస్తున్నట్టు గుర్తించారు. 2020 నుంచి కర్ణాటకలో హఠాన్మరణాల సంఖ్య పెరుగుతోంది. గతేడాది 49,925మంది హఠాన్మరణాలకు గురయ్యారని ఇందులో 28,680మంది గుండెపోటుతోనే మృతి చెందారని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.45-55ఏళ్లలోపువారిలోనూ, 18 ఏళ్లలోపు వారిలోనూ ఈ సమస్యలు ఉన్నట్టు గుర్తించామని వెల్లడించారు. దీనిపై లోతుగా పరిశీలన జరిపి సమగ్ర నివేదిక సమర్పించాలని నిపుణులకు సూచించినట్టు కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కే సుధాకర్ తెలిపారు.

# రాజకీయం వద్దు.. వ్యవసాయమే ముద్దు.. -సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

అమరావతి, నవంబర్ 25:తూర్పుగోదావరి జిల్లా ధర్మవరం వద్ద పొలాన్ని కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నారు సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీ నారాయణ. పంట కోతకు రావడంతో స్వయంగా కొడవలి పట్టారు. కూలీలతో కలిసి తాను కూడా వరికోతల్లో పాల్గొన్నారు. తన పొలంలో నాలుగు రకాల స్థానిక వరి రకాలను పండించానని లక్ష్మీనారాయణ తెలిపారు. అది కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేశామని వివరించారు. నేడు కోతలు జరుగుతున్నాయని చెప్పారు. జనసేన పార్టీని వీడిన ఆయన ప్రస్తుతానికి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. వ్యవసాయంపై మక్కువతో కొడవలి చేత పట్టారు.

# మరో 4 నెలలు ఉచిత రేషన్.. ఆమోదించిన కేంద్రం..

హైదరాబాద్, నవంబర్ 25:ఉచిత రేషన్ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోడీ అధ్యక్షత సమా వేశమైన కేంద్ర మంత్రివర్గం, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకాన్ని 2022 మార్చి వరకు పొడిగిస్తూ ఆమోదం తెలిపింది. కరోనా లాక్‌డౌన్ పరిస్థితుల్లో ఉపాధి కోల్పోయిన ప్రజలు ఆకలితో అలమటించకూ డదన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి గతేడాది ప్రవేశపెట్టిన ఈ పథకం ఇప్పటి వరకు 4 దశలుగా కొనసాగుతూ వచ్చింది. ఐదవ దశను ఈ ఏడాది డిసెంబరు నుంచి వచ్చే ఏడాది మార్చి నెల వరకూ అమలుచేయాలని కేంద్రం నిర్ణయించింది. జాతీయ ఆహార భద్రతా చట్టం, అంత్యోదయ అన్న యోజన ప్రాధాన్యతా కుటుంబాల పథకం పరిధిలోని లబ్ధిదారులందరికీ ఈ పథకం కింద నెలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల చొప్పున ఆహారధాన్యాలను కేంద్రం ఉచితంగా పంపిణీ చేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం పరిధిలోకి వచ్చే పేదలకు కూడా ఈ ప్రయోజనం చేకూరుతుంది.

అన్న యోజన పథకం మొదటి దశ 2020 ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు అమలవగా, ఆ తర్వాత దీన్ని పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయించింది. 2వ దశ పథకం 2020 జూన్ నుంచి నవంబరు వరకు, 3వ దశ 2021 మే నెల నుంచి జూన్ వరకూ అమలైంది. 4వ దశ జూన్ నుంచి ప్రస్తుతం అంటే నవంబరు వరకూ అమలులో ఉంది. ఇక కేంద్రమంత్రివర్గం తాజాగా తీసుకున్న నిర్ణయం మేరకు 5వ దశ అమలు కానుంది. ఈ దశకు కేంద్ర ప్రభుత్వంపై అదనంగా రూ. 53,344.52 కోట్ల మేర సబ్సిడీ భారం పడుతోందని కేంద్రం వెల్లడించింది. మొదటి దశ నుంచి ఇప్పటి వరకు కేంద్రంపై పడ్డ ఆర్థిక భారం రూ. 2.60 లక్షల కోట్లు అని కేంద్రం పేర్కొంది. అలాగే 5వ దశలో మొత్తం ఒక కోటి 63 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్టు తెలిపింది. జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోని దాదాపు 80 కోట్ల మంది లబ్ధిదారుల కు ఒక్కొక్కరికి నెలకు 5 కేజీల చొప్పున అదనపు ఆహార ధాన్యాలను (బియ్యం లేదా గోధుమలను) ఉచితంగా పంపిణీ చేస్తోంది.

# తెలంగాణలో మెరుగైన వైద్యం.. పేదలకు ఫ్రీగానే డయాలసిస్ సేవలు..

హైదరాబాద్, నవంబర్ 25:: కిడ్నీ వ్యాధిగ్రస్తులైన ఎయిడ్స్, హైపటైటిస్ రోగులకు ఉచిత డయాలసిస్ సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆరోగ్య శ్రీ సమీక్షలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఈ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. తాజా నిర్ణయంతో హైదరాబాద్, వరంగల్ నగరాల్లో ప్రత్యేక డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుకానున్నాయి. ఈ మేరకు మంత్రి హరీష్‌రావు ఆదేశాలు కూడా జారీ చేశారు. వెంటనే ఈ రెండు కేంద్రాల్లో ఐదు బెడ్స్ ఎయిడ్స్ పేషెంట్లకు, ఐదు బెడ్స్ హైపటైటిస్ పేషెంట్లకు కేటాయించి డయాలసిస్ సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు కేర్‌పై బీఆర్‌కే భవన్‌లో వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ చేయించుకోవడం ఆర్థికంగా చాలా భారంగా పరిణమించిన నేపథ్యంలో? సీఎం కేసీఆర్ ఉచిత డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో 43 డయాలసిస్ కేంద్రాలు నడుస్తున్నాయని, వీటి ద్వారా పదివేల మంది రోగులకు డయాలసిస్ సేవలు అందుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో కిడ్నీ వ్యాధితో బాధపడే ఎయిడ్స్, హైపటైటిస్ పేషెంట్లకు సైతం సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు డయాలసిస్ సేవలు ఉచితంగా అందించాలన్నారు. రోగుల సంఖ్యకు తగ్గినట్లుగా డయాలసిస్ మెషిన్లను ఏర్పాటు చేసి, వెయిటింగ్ సమయాన్ని తగ్గించాలని ఇప్పటికే ఆదేశించామని చెప్పారు. ఇకముందూ ఎయిడ్స్, హైపటైటిస్ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ ప్రీతి మీనా, ఓఎస్డీ డాక్టర్ గంగాధర్, టీఎస్ఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అందరూ రెండో డోస్ కరోనా వ్యాక్సిన్ వేసుకోవాలి : మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట, నవంబర్ 25:: మొదటి డోస్ వేసుకున్నంత వారంతా తప్పనిసరిగా కరోనా వ్యాక్సిన్ రెండో డోస్ వేయించుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు క్షీరసాగర్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ప్రజా ప్రయోజనార్థం గ్రామస్తులకు సొంత నిధులతో ఉచిత మినరల్ వాటర్ అందించాలనే లక్ష్యంతో ఏంపీటీసీ కొన్యాల బాల్‌రెడ్డి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి తెలిపారు.

జిల్లాలోని ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో గురువారం ఉదయం కొన్యాల బాల్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం కేబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ అండ్ కూల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్షీరసాగర్ గ్రామస్తులంతా కరోనా వ్యాక్సిన్ రెండో డోస్ వేసుకున్నారా..అంటూ ఆరా తీశారు. తప్పనిసరి వేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అంతర్జాతీయ ఒగ్గు కథ కళాకారులు స్వర్గీయ మిద్దె రాములు వర్ధంతి



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (నేటి నిజం ప్రతినిధి) గురువారం వేములవాడ పట్టణంలోని తిప్పా పురం లో జాతీయ ,అంతర్జాతీయ ఒగ్గు కళాకారులు స్వర్గీయ మిద్దె రాము స్వగృహమునందు వర్ధంతి 11 వ వర్ధంతి పురస్కరించుకొని కుటుంబ సభ్యులు అలాగే కళాకారులు రాములు చిత్రపటానికి పూలమాల వేసి ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు అనంతరం మిద్దె రాములు కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దె పర్శరాములు మాట్లాడుతూ మా నాన్న 11వ వర్ధంతి సందర్భంగా తన శిష్యులు వారివారి గ్రామాలలో మా నాన్నమిద్దె రాములు ని స్మరించుకొని నివాళులర్పించడం జరుగుతఃందని తెలియజేశారు వారికి కళాభివందనాలు కళాకారులు ఎల్లా పోశెట్టి సోమినేని బాలు మాట్లాడుతూ మిద్దె రాములు విగ్రహాన్ని తిప్పాపూర్ చౌరస్తాలో మరియు సినారే కళామందిరంలో సినారె గారి వి(గ్'హాన్ని ఏర్పాటు చేయాలని ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ ని అలాగే వేములవాడ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు కి రాములు వర్ధంతి సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మిద్దె రాములు సతీమణి దేవమ్మ ' నాగుల లింగయ్య గౌడ్ తీగల చంద్ర గౌడ్ గజర్ల దేవయ్య గజర్ల మల్లేష్ం తీగల భూమయ్య సన్నపూరు మురళి నాగుల శ్రీనివాస్ రవీందర్ గౌడ్ మనుమలు మిద్దె శరత్ వినీత్ విష్ణు సాయి తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సేవలో ముందుకెళ్తున్న వేములవాడ మిలీనియం ఫౌండేషన్!



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (నేటినిజం ప్రతినిధి)వేములవాడ పట్టణానికి చెందిన కోరెపు క్రాంతి బ్లాక్ ఫంగస్ తో నోటి ఒక భాగం, కన్ను పూర్తిగా కోల్పోయి పనిచేయక లేవలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న వేములవాడ మిలీనియం ఫౌండేషన్ చలించి అతని కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం ఈరోజు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ విషయం తెలిసి నిరుపేద కుటుంబానికి మాకు తోచిన సహాయం అందించాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చామన్నారు.

క్రాంతి త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో నిండు నూరేళ్ళు జీవించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా పరిస్థితి అర్థం చేసుకుని ఫౌండేషన్ వారు ముందుకు వచ్చి చేసిన ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారికి ఎంతో రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆంజనేయిలు, అజయ్, వినయ్, విజయ్, అశ్విన్, కృష్ణ, సురేష్, కరుణ్, అంజి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఓలే రీజెనరిస్ట్ కొల్లాజెన్ పెప్టైడ్ 24, ఈ నూతన 'ఫుడ్ ఫర్ యువర్ స్కిన్' రోజంతా ఆకర్షణీయమైన, మృదువైన మరియు ఆరోగ్యకరమైన చర్మానికి వాగ్దానం చేస్తుంది!




హైదరాబాద్, నవంబర్ 25: మీ చర్మం ఉదయం పూట మాత్రమే కాకుండా రోజంతా తాజాగా కనిపించడానికి మరియు అనుభూతి చెందడానికి యోగ్యమైనది. ఓలే ఇండియా, దేశం యొక్క విప్లవాత్మక చర్మ సంరక్షణ బ్రాండ్, కావున ఇది, ఓలే రీజెనరిస్ట్ కొల్లాజెన్ పెప్టైడ్ 24 అని పిలవబడే దాని కొత్త పరివర్తన శ్రేణిని ఆవిష్కరించింది, ఇది మీ ఉత్తమమైన 'ఫుడ్ ఫర్ స్కిన్' అని వాగ్దానం చేస్తుంది మరియు మీ చర్మాన్ని రోజంతా ఆకర్షణీయంగా, మృదువుగా మరియు ఆరోగ్యంగా కనిపించేలా చేయడంలో మీకు తోడ్పడుతుంది! ఈ తాజా శ్రేణి మాయిశ్చరైజర్ మరియు సీరం "కొల్లాజెన్ పెప్టైడ్" ద్వారా ఆధారితం, ఇది చర్మపు మృదుత్వాన్ని మెరుగుపరచడానికి లోతుగా చొచ్చుకుపోతుంది మరియు ఆకర్షణీయమైన మరియు ఆరోగ్యకరమైన రూపాన్ని హైడ్రేట్ చేస్తుంది, ఇది రోజంతా చర్మ సంరక్షణకు సరైన పదార్థంగా మారుతుంది.

ఆధునిక మహిళలు తమ వృత్తిపరమైన మరియు వ్యక్తిగత జీవితాలను నిర్వహిస్తూ, ప్రతిరోజూ కొత్త సవాళ్లను స్వీకరిస్తూ, రోజంతా పని చేస్తున్నారు. జీవనశైలిలో ఈ మార్పు వారిని కాలుష్యం, UV కిరణాలు మరియు శారీరక ఒత్తిడి వంటి వివిధ రకాల బాహ్య మరియు అంతర్గత ఒత్తిళ్లకు గురి చేస్తుంది, ఇది చర్మ కణాల నష్టం మరియు కొల్లాజెన్ - మృత చర్మ కణాలను పునరుద్ధరించే/భర్తీ చేసే స్కిన్ బిల్డింగ్ బ్లాక్స్ యొక్క నష్టాన్ని కలిగిస్తుంది. అంతేకాకుండా, ఇటీవలి చర్మ సంరక్షణ అధ్యయనం ప్రకారం, మన చర్మానికి అవసరమైన పోషణను అందించకపోతే ఒకే రోజులో 8 సంవత్సరాల వయస్సు వరకు పెరుగుతుందని కనుగొనబడింది. ఈ పెరుగుతున్న చర్మ సంరక్షణ సమస్యలను పరిష్కరించడానికి, ఓలే ఇండియా ఒక కొత్త కొల్లాజెన్ పెప్టైడ్ 24ను ప్రవేశపెట్టింది, ఇది రోజంతా అలాగే ఆకర్షణీయంగా మరియు మృదువుగా ఉండేలా చర్మానికి బంగారు ప్రమాణంగా నిలిచింది.

ఆధునిక-యుగం సాంకేతికత యొక్క మిశ్రమం ఉపయోగించి తయారు చేయబడిన, ఓలే రీజెనరిస్ట్ కొల్లాజెన్ పెప్టైడ్ 24 కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది సహజంగా లభించే కొల్లాజెన్ వలె పనిచేస్తుంది మరియు కొల్లాజెన్ కంటే చాలా తక్కువ అమైనో ఆమ్లాల చెయిన్లతో బయో-అవైలబుల్ టెక్నాలజీని ఉపయోగించి చర్మాన్ని మెరుగ్గా చేస్తుంది. ప్రత్యేకంగా

నూత్రీకరించిన మరియు ఆమోదించబడిన పదార్థాలతో రూపొందించబడింది, ఈ కొత్త మాయిశ్చరైజర్ మీ చర్మం యొక్క రూపాన్ని మార్చుతుంది:

# హెచ్‌పీసీఎల్, ఐడీఎఫ్‌సీ బ్యాంక్ భాగస్వామ్యం ఫాస్టాగ్‌తో ఇంధన చెల్లింపులు

హైదరాబాద్, నవంబర్ 25:హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) మరియు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ నేడు హెచ్‌పీసీఎల్ యొక్క రిటైల్ ఔట్‌లెట్ల వద్ద ఇంధన చెల్లింపులను బ్యాంక్ యొక్క ఫాస్టాగ్స్ వినియోగించి చేసేందుకు ఒప్పందం చేసుకున్నాయి. అంతేకాదు, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ యొక్క ఫాస్టాగ్స్ ఇప్పుడు ఎంపిక చేసిన హెచ్‌పీసీఎల్ రిటైల్ ఔట్‌లెట్ల వద్ద కొనుగోలు చేయడం, రీచార్జ్ చేయడం, రీప్లేస్ చేయడం చేయవచ్చు. ఇప్పటి వరకూ ఫాస్టాగ్స్‌ను కేవలం టోల్ చార్జీల చెల్లింపుల కోసమే వినియోగిస్తున్నారు. గత సంవత్సరం, వాణిజ్య వాహనాల కోసం ఫాస్టాగ్ బ్యాలెన్స్‌ను వినియోగించి ఇంధన చెల్లింపులను డ్రైవ్ ట్రాక్ ప్లస్ పీఓఎస్ టర్మినల్స్ ద్వారా హెచ్‌పీసీఎల్ రిటైల్ ఔట్‌లెట్ల వద్ద చేయడాన్ని పరిచయం చేసింది. వినియోగదారుల నుంచి వచ్చిన సానుకూల స్పందనతో వ్యక్తిగత వాహన వినియోగదారులు సైతం ఇప్పుడు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ యొక్క ఫాస్టాగ్స్ ను ఇంధన కొనుగోలు కోసం హెచ్‌పీసీఎల్ రిటైల్ ఔట్‌లెట్ల వద్ద వినియోగించవచ్చు. తమ ఫాస్టాగ్ నిల్వలను ఉపయోగించి హెచ్‌పీ పే మొబైల్ అప్లికేషన్ ద్వారా చెల్లింపులను చేయవచ్చు.ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, బీ మాధవన్ మాట్లాడుతూ "డిజిటల్ ఫస్ట్ బ్యాంక్‌గా, మా ప్రయత్నమెప్పుడూ కూడా రవాణా సంబంధిత చెల్లింపులను సరళంగా మార్చడం. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఇప్పటి వరకూ దాదాపు 5మిలియన్ల ఫాస్టాగ్‌లను జారీ చేశాము, దాదాపు రెండు మిలియన్ల లావాదేవీలు ప్రతి రోజూ వీటి ద్వారా చేస్తున్నాము. ఇప్పుడు హెచ్‌పీసీఎల్‌తో భాగస్వామ్యంతో మా వినియోగదారులు ఫాస్టాగ్ ద్వారా ఇంధన చెల్లింపులూ చేయగలరు" అని అన్నారు. సాయి కుమార్ సూరి, ఈడీ? రిటైల్, హెచ్‌పీసీఎల్ మాట్లాడుతూ "గత ఆర్థిక సంవత్సరంలో హెచ్‌పీసీఎల్ రిటైల్ ఔట్‌లెట్ల వద్ద ఫాస్టాగ్ ఆధారిత ఫ్యూయలింగ్‌ను మా లాయల్టీ ప్రోగ్రామ్ డ్రైవ్‌ట్రాక్ ప్లస్ ద్వారా తొలిసారిగా పరిచయం చేశాము. ఇప్పుడు హెచ్‌పీ పే మొబైల్ యాప్ ద్వారా ఐడీఎఫ్‌సీ బ్యాంక్ ఫాస్టాగ్‌ను పరిచయం చేశాము. అంతేకాదు, ఎంపిక చేసిన రిటైల్ ఔట్‌లెట్ల వద్ద ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌తో కలిసి ఫాస్టాగ్ మార్కెటింగ్ కార్యకలాపాలనూ ప్రారంభించాము" అని అన్నారు.

# చంద్రబాబే భార్యను అల్లరి పాలు చేసుకుంటున్నడు : కొడాలి నాని

అమరావతి, నవంబర్ 25: తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబుపై మంత్రి కొడాలి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ బాబు చేసిన వ్యాఖ్యలపై ఆయన గురువారం స్పందించారు. తన రాజకీయం కోసం చంద్రబాబే భార్యను అల్లరి చేసుకుంటూ.. తనను క్షమాపణ చెప్పమనడమేంటని ప్రశ్నించారు. అసెంబ్లీలో గానీ, బయట గానీ తాము భువనేశ్వరి గురించి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. తనకు సెక్యూరిటీ అవసరం లేదన్న చంద్రబాబు వెంటనే జెడ్‌ప్లస్ సెక్యూరిటీని వదిలేయాలని డిమాండ్ చేశారు.

### నందమూరి కుటుంబ సభ్యులు అమాయకులు

'వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి.. తన భార్యను అవమానించారని, అందుకే అసెంబ్లీకి వెళ్లడం లేదని చెప్పడం' రాజకీయం కోసం బాబు చేస్తున్న డ్రామా అన్నారు. భువనేశ్వరి పేరుతో రాజకీయం చేస్తే నందమూరి కుటుంబం మద్దతు వస్తుందనేది ఆయన ఆలోచన అని ఆరోపించారు. 'నందమూరి కుటుంబ సభ్యులు అంతా అమాయకులు. ఎన్టీఆర్ సీఎంగా ఉంటే పార్టీ నాశనం అవుతుందని చంద్రబాబు చెప్పినా విన్నారు. గొర్రె కసాయి వాడినే నమ్ముతుంది. చంద్రబాబు ఏది చెప్పినా నమ్ముతుంది' అంటూ నందమూరి కుటుంబాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నందమూరి కుటుంబం అంటే సీఎం జగన్ కూడా గౌరవం ఉందన్నారు.

# శ్రీవారి సేవలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

తిరుమల, నవంబర్ 25:: టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తిరుమల శ్రీవారిని దర్శించుకు న్నారు. కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న ఆయన గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్టీసీ నష్టాల్లో నడుస్తున్నదని లాభాల బాట పట్టేలా చేయాలని స్వామివారిని ప్రార్థించానన్నారు. టీఎస్ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని తెలిపారు. కరోనా వల్ల తక్కువ సర్వీసులు నడుపుతున్నామని.. త్వరలో తిరుపతికి అత్యధిక సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజే రాజీనామా

స్టాక్‌హోమ్, నవంబర్ 25:: స్విట్జర్లాండ్ తొలి మహిళా ప్రధాని మగ్దలీనా అండెర్సన్ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే రాజీనామా చేశారు. 12 గంటల పాటు ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆమె.. కూటమిలో భాగస్వామి అయిన గ్రీన్ పార్టీ తప్పుకోవడంతో ఆమె తన పదవికి గుడ్‌బై చెప్పారు. త్వరలోనే ప్రధానిగా నియమితురాలయ్యే అవకాశాలు ఉన్నట్లు సోషల్ డెమొక్రాట్స్ పార్టీకి చెందిన మగ్దలీనా తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును తిరస్కరించిన నేపథ్యంలో గ్రీన్ పార్టీ ప్రభుత్వం నుంచి తప్పుకున్నది. ప్రధాని బాధ్యతల నుంచి తప్పించాలంటూ స్పీకర్‌ను కోరినట్లు అండర్సన్ తెలిపారు.

# 26 న ఛలో హైదరాబాద్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (నేటినిజం ప్రతినిధి)సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ముఖ్యకార్యకర్తలసమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ మాట్లాడుతూ వికలాంగుల పింఛన్ 6 వేల పెంపు కొరకు వికలాంగుల సంక్షేమ శాఖ స్వాతంత్రం కోసం సహకార సంస్థ బలోపేతం సాధనకై లక్షలాదిగా తరలి రావాలని ఈ నెల 26 తేదీన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండథామస్ కోరారు . హైదరాబాద్లోని ఇందిరాపార్కులో సభ ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారు హాజరవుతారని, అత్యధిక సంఖ్యలో వికలాంగులు పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ మాదిగ జిల్లా నాయకులు బొల్లారం చంద్రమౌళి తాండ్ర తిరుపతి వీహెచ్ పీ ఎస్ జిల్లా నాయకులు తలారి సురేష్ జోగం తిరుపతి శ్రీ రాములు విష్ణు ప్రసాద్ ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు సుంకా పాక దామోదర్ ఎడపల్లి నాగరాజ్ ఎడపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి వేముల



నిజామాబాద్, నవంబర్ 25: జిల్లాలోని బాల్కొండ మండల కేంద్రంలో రూ.8.50 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు.

కొద్ది రోజుల క్రితం శంకుస్థాపన చేసిన రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

మెయిన్ రోడ్ నాలుగు వరుసల వెడల్పు, డివైడర్ సెంట్రల్ లైటింగ్, గ్రామ పంచాయతీ డబుల్ లైన్ రోడ్ పనులతో పాటు రూ.90 లక్షలతో చేపట్టిన అంబేద్కర్ రోడ్ పనులను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి పరిశీలించారు.

రోడ్డు పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించి పలు సూచనలు చేసారు.

# నవంబర్ 26న ఇనార్బిట్ హైదరాబాద్‌లో బ్లాక్ ఫ్రైడే సేల్ లూట్



హైదరాబాద్, నవంబర్ 25:-ఇనార్బిట్ మాల్, హైదరాబాద్ బ్లాక్ ఫ్రైడే నెలాఖరు సందర్భంగా వారి అద్భుతమైన తగ్గింపులు మరియు విక్రయాలతో మీ ముందుకు వస్తుంది. నగరంలో మీకు ఇష్టమైన అన్ని అధునాతన ఫ్యాషన్ దుస్తులు, పాదరక్షలు మరియు ఉపకరణాలపై మునుపెన్నడూ లేని విధంగా అద్భుతమైన డీల్‌లను వినియోగదారుల కోసం బ్లాక్ ఫ్రైడే సేల్ లూట్‌ను ఏర్పాటు చేసింది. ప్రధానమైన బ్రాండ్‌లు 40కి పైగా బ్రాండ్‌లు ఈ దోపిడీలో పాల్గొంటున్నాయి. ప్రీమియం ఫ్యాషన్ యాక్సెసరీలపై అనేక ఇతర ఉత్తేజకరమైన ఆఫర్‌లతో పాటు 50% వరకు తగ్గింపుతో షాపర్లు థ్రిల్లింగ్ వారాంతాన్ని చూడవచ్చు. మీ వార్డ్‌రోబ్ మరియు జీవనశైలి సేకరణలను పునరుద్ధరించడానికి ఇది సరైన సమయం. దుస్తుల సేకరణ లేదా జీవనశైలి అవసరాలు కావచ్చు, ఇనార్బిట్ మాల్లో, హైదరాబాద్ ఇనార్బిట్‌లో బ్లాక్ ఫ్రైడే సేల్ లూట్ పేరుతో అందుబాటు కల్పిస్తుంది. వినియోగదారులకు ఇష్టమైన షాపింగ్ డెస్టినేషన్ ఇనార్బిట్ మాల్, ప్రతి ఒక్కరూ మాల్‌కు అనుకూలమైన సందర్శనను అనుభవించేలా చేయడానికి ప్రత్యేకమైన సేవలతో స్నేహ పూర్వక మాల్‌గా మిగిలిన వాటి నుండి ప్రత్యేకంగా నిలబడటానికి ఎటువంటి రాయిని అందించదు. మాల్ అధికారులు వారి కోసం మోటరైజ్డ్ వీల్‌చైర్లు మరియు వికలాంగుల పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశారు. మాల్‌లో వాలెట్ పార్కింగ్, టేబుల్ సర్వీస్ జోన్ మరియు డెడికేటెడ్ ఉమెన్ పార్కింగ్‌తో పాటు బ్యాగ్ పార్క్ మరియు మరిన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఖచ్చితమైన రిటైల్ థెరపీ కోసం మీ ప్రియమైన వారితో హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌ను సందర్శించాలని సంస్థ విడుదల చేసిన ప్రకటనలో వివరించింది.

# డీఆర్వోకు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసిన యంగ్ మెన్స్ అంబేద్కరిస్ట్ అసోసియేషన్ సభ్యులు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (నేటినిజం ప్రతినిధి)రాజన్న సిరిసిల్ల జిల్లా యంగ్ మెన్స్ అంబేద్కరిస్ట్ అసోసియేషన్ వారిఆధ్వర్యంలో గురువారం డీఆర్వో కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ కు డాక్టర్ బాబా అంబేద్కర్ చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ మెన్స్ అంబేద్కరిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు బొల్లం దేవరాజ్, నాయకులు సిరిగిరి ప్రేమ్ కు మార్, వడ్లూరి తిరుపతి రెడ్డి, నీరటి సునీల్ కుమార్ , సిరిగిరి గణేష్ , భాను చందర్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో స్కోడా షోరూం

## మోడీ ఇండియాతో కలిసి ఏర్పాటు..



హైదరాబాద్, నవంబర్ 25: కార్ల విక్రయ సంస్థ స్కోడా ఆటో.. రాష్ట్రంలో తన వ్యాపారాన్ని శరవేగంగా విస్తరించింది. మోడీ ఇండియా కార్స్‌తో కలిసి హైదరాబాద్‌లోని నాగోల్ వద్ద తన కొత్త రిటైల్ అవుట్‌లెట్‌ను ప్రారంభించింది. 428 చ.మీ. విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ అవుట్‌లెట్‌లో ఏడు కార్లు ఒకేసారి డిస్‌ప్లే చేయవచ్చును. సంస్థకు చెందిన వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో నూతన అవుట్‌లెట్లను ఆరంభించినట్లు, ముఖ్యంగా వచ్చే ఏడాది చివరినాటికి అమ్మకాలు రెండింతలు పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కంపెనీ బ్రాండ్ డైరెక్టర్ జాక్ హోలియస్ తెలిపారు.

# వరంగల్‌లో అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీస్ (ఎఆర్‌టి) సదస్సు నిర్వహించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ

వరంగల్, నవంబర్ 25: ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం భారతదేశంలో సాధారణ వంధ్యత్వం యొక్క రేటు 3.9% నుండి 16.8% మధ్య ఉంది. తక్కువ సంతానోత్పత్తి అనేది ప్రపంచవ్యాప్తంగా సర్వసాధారణంగా మారుతోంది, ప్రత్యేకించి అనేక పట్టణాల్లో మహిళలు తమ మొదటి శిశువులను మధ్య వయస్సులో ప్లాన్ చేసుకుంటున్నారు. భారతదేశంలో దాదాపు 28 మిలియన్ల జంటలు వంధ్యత్వంతో బాధపడుతున్నారు, అయితే వారిలో 1% మంది కూడా సంతానోత్పత్తి నిపుణులను సందర్శించడం లేదు. వారికి అందుబాటులో ఉన్న అత్యాధునిక విజయవంతమైన చికిత్స ఎంపికల గురించి అవగాహన కల్పించడం ఎంతో అవసరం ఉంది. వంధ్యత్వ నిపుణులు, ఎంబ్రియాలజిస్ట్‌లు, ఆండ్రాలజిస్ట్‌లు మరియు ఇతర ఆరోగ్య సంరక్షణ నిపుణులు కృత్రిమ పునరుత్పత్తి సాంకేతికతలలో నూతన పద్ధతులు మరియు మెరుగైన ఫలితాల కోసం వాటి వినియోగం గురించి తెలియజేయడం కొరకు ఒయాసిస్ ఫెర్టిలిటీ ఈ (ఎఆర్‌టి) సదస్సును నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ సహ వ్యవస్థాపకులు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి రావు మాట్లాడుతూ "ఫెర్టిలిటీపై తాజా పరిశోధనలు మరియు వంధ్యత్వ చికిత్సలో పురోగతిపై చర్చించి భారతదేశం అంతటా సంతానోత్పత్తి నిపుణులకు శిక్షణ ఇవ్వడం (ఎఆర్‌టి) సదస్సు ముఖ్యోద్దేశ్యం. (ప్రీ-ఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్) వంటి కొన్ని నూతన పద్ధతులు తల్లిదండ్రుల నుండి పిల్లలకు ఏదైనా జన్యుపరమైన రుగ్మతను బదిలీ చేసే అవకాశాన్ని దూరం చేయడంలో సహాయపడతాయి. (ఎండోమెట్రియల్ రిసెప్టివిటీ అర్రే) అనేది గర్భాశయంలో పిండాన్ని అమర్చడానికి సరైన సమయాన్ని కనుగొనడంలో సహాయపడే మరొక సాంకేతికత" అని తెలిపారు."కృత్రిమ మేధస్సు వంధ్యత్వ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతోంది. మెషిన్ లెర్నింగ్ ద్వారా ఇంప్లాంటేషన్ చేయడం ద్వారా సరైన పిండాలను తీసుకోవచ్చు, తద్వారా మానవ జోక్యాన్ని తగ్గించి చికిత్సలో విజయాల రేటును పెంచుతుంది. ఈ (ఎఆర్‌టి) సదస్సు ద్వారా సంతానోత్పత్తి చికిత్సలో ఇటీవలి నూతన పద్ధతులపై అవగాహన కల్పించడమే కాకుండా ఇందులో పాల్గొన్న వారికి వ్యక్తిగత సంతానోత్పత్తి చికిత్సలకు పరిష్కారాలను అందించడంలో సహాయపడటానికి ప్రయత్నిస్తున్నాము" అని డాక్టర్ దుర్గ జి రావు అన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్ మరియు క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, "మేము సమగ్ర నూతన విధానాన్ని అనుసరిస్తున్నాము. ఈ సాంకేతికత సహాయంతో సాక్ష్యం-ఆధారిత, నైతికతతో కూడిన చికిత్సలను అందిస్తాము. ఎఐ చికిత్సలో పిండం యొక్క నాణ్యత చాలా కీలకం కాబట్టి మా ఎఐ ల్యాబ్‌లు అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందించబడ్డాయి. పురుషుల వంధ్యత్వ సమస్యలను తొలగించడానికి ఆండ్రోలైఫ్ పేరిట ప్రత్యేకమైన పురుష సంతానోత్పత్తి క్లినిక్‌లు కూడా నిర్వహిస్తున్నాము. మేము మైక్రో-(మైక్రోస్కోపిక్ టెస్టిక్యులర్ స్పెర్మ్ ఎక్స్‌ట్రాక్షన్)లో ప్రత్యేకత కలిగి ఉన్నాము, ఇది పురుషులు వంధ్యత్వ సమస్యలను అధిగమించడానికి మరియు పితృత్వాన్ని పొందడంలో సహాయపడే అధునాతన సాంకేతికత. సాంకేతికత, హైటెక్ పరికరాలు మరియు అనుభవజ్ఞులైన సంతానోత్పత్తి నిపుణుల ద్వారా బాధ్యతతో అందుబాటులో ఉన్న అన్ని సరసమైన చికిత్సలను అందిస్తున్నామని" అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్య రావు మాట్లాడుతూ, "(ఎఆర్‌టి) సదస్సు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత ఎక్కువ మంది ఔత్సాహికులకు తెలియజేయడం ద్వారా వారి జీవితాల్లో సానుకూల ఫలితాలను తీసుకురాగలదని అన్నారు. కొన్ని వేల మంది జంటలు గర్భం దాల్చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీవనశైలి మార్పులు, ఆలస్యమైన పేరెంట్‌హుడ్ మరియు ఇతర పర్యావరణ కారకాల కారణంగా వంధ్యత్వం భారతదేశంలో ప్రధాన ఆరోగ్య సమస్యలలో ఒకటిగా మారుతోంది. అనేక అధునాతన సంతానోత్పత్తి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి కానీ వాటి గురించి అవగాహన లేదు. (ఎఆర్‌టి) సదస్సు వారిలో విశ్వాసాన్ని.

# టమాట ధరల మంట

న్యూఢిల్లీ, నవంబర్ 25:కూరగాయల ధరలు భారమై, నూనెల రేట్లు సలసలా కాగుతుంటే తాజాగా టమాట ధరలు కొండెక్కడంతో వంటింటి బడ్జెట్ చుక్కలు చూస్తోంది. వంటగ్యాస్ ధరలూ అంతకంతకూ ఎగబాకుతుంటే ఖర్చులు తడిసిమోపడవుతున్నాయని మగువలు గగ్గోలు పెడుతున్నారు. టమాట ధరలైతే కిలోకు ఏకంగా రూ వంద దాటి పరుగులు పెడుతున్నాయి. టమాట ధరలు తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, ఢిల్లీ, తమిళనాడు, యూపీ సహా పలు రాష్ట్రాల్లో పైపైకి ఎగబాకాయి.

టమాట ధరలు చెన్నైలో కిలో రూ 160 పలుకుతుండగా ఏపీలో కొన్ని ప్రాంతాల్లో రూ 130కి చేరాయి. కర్నాటకలో రూ 90-120 వరకూ పలుకుతున్నాయి. ఇక తెలంగాణలో కిలో టమాట రూ 80-100 పైమాటే పలుకుతోంది. ఇక ముంబై సహా మహారాష్ట్రలోని చాలా ప్రాంతాల్లో కిలో రూ 100కి ఎగబాకింది. ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతంలోనూ టమాట రూ 100 దాటింది.

అకాల వర్షాలు, డీజిల్ ధరల పెరుగుదల, పెండ్లిండ్ల సీజన్ డిమాండ్ వంటి కారణాలతో టమాట ధరలు పెరుగుతున్నాయి. హోల్‌సేల్ మార్కెట్లలోకి తాజా పంట చేరుకుంటే ధరలు తగ్గుముఖం పడతాయని వ్యాపారులు చెబుతున్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com